పొలం పనుల్లో బీల రైతు బిజీ


కవిటిలో వరినాట్లు వేస్తున్న మహిళలు

• మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జోరందుకున్న ఉభాలు

మండలం వరిసాగు అంచనా విస్తీర్ణం హెక్టార్లలో..	
సోంపేట	4,713
ఇచ్ఛాపురం	3,877
కంచిలి	5,442
కవిటి	1,751


నాట్లు వేసేందుకు ట్రాక్టర్‌తో పొలాన్ని దమ్ము చేస్తున్న రైతులు

కవిటి: బీలప్రాంత రైతులు పొలం పనుల్లో బిజీగా ఉన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పొలాల్లో నీరు చేరడంతో ఉభాలు చేయడం, వరినాట్లు వేసేందుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ జూన్ నెలలో ప్రారంభమైనప్పటికీ రైతులకు కావాల్సిన వరి విత్తనాల సరఫరాలో కొంత జాప్యం చోటుచేసుకుంది. దీంతో ఆలస్యంగా నారుమడులను రైతులు సిద్ధం చేసుకున్నారు. ఆ తరువాత వర్షాలు కూడా సక్రమంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. నారు ముదురుపోయే పరిస్థితి తలెత్తింది. ఈ దశలో వర్షాలు కురువడంతో నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉభాలు ప్రారంభమయ్యాయి. వాస్తవానికి సోంపేట వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇచ్ఛాపురం, కవిటి మండలాల పరిధిలో ఏటా ముందుగానే వరినాట్లు వేసే పరిస్థితి ఉంటుంది. ఈఏడాది కూడా అదేరీతిలో వరినాట్లు ఈ రెండు మండలాల పరిధిలో సాగుతున్నాయి. వ్యవసాయశాఖ అధికారుల అంచనాల ప్రకారం ఇచ్ఛాపురం మండలంలో 600 ఎకరాల్లో, కవిటి మండలంలో 250 ఎకరాల్లో ఇప్పటి వరకు వరి నాట్లు వేసే ప్రక్రియ పూర్తికావచ్చిందని ఉన్నతాధికారులకు నివేదించారు. అలాగే నాలుగు మండలాల్లో వెద పద్ధతిలో సుమారు వంద ఎకరాల్లో వరిని సాగు చేస్తున్నారు.

ఎరువుల కొరత లేకుండా చూస్తాం



రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం ఇచ్ఛాపురం మండలంలో ముందుగా వరినాట్లు వేసే పరిస్థితి ఉండడంతో అక్కడకు అవసరమైన ఎరువులు ఇప్పటికే సరఫరా చేశాం. మిగిలిన మూడు మండలాలకు సైతం సకాలంలో అందించే చర్యలు ఇప్పటికే చేపట్టాం. రైతులు ఆందోళన చెందవద్దు.
– టి.వెంకటేశు, ఏడీఏ, సోంపేట సబ్‌డివిజన్

వెంటాడుతున్న ఎరువుల కొరత..

ఎరువుల కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షాలు కురిసి ఉభాలు జోరందుకున్నప్పటికీ ఎరువులు మాత్రం అందుబాటులో లేవు. ఒక్క ఇచ్ఛాపురం మండలంలోనే ఎరువులు అందుబాటులోకి తెచ్చారు. కవిటి, కంచిలి, సోంపేట మండలాల కోసం వ్యవసాయశాఖ అధికారులు ఇండెంట్ పెట్టినప్పటికీ ఇంకా ఎరువులు పంపిణీ కాలేదు.

క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సిబ్బంది

సోంపేట: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెట్టాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అన్నారు. బేసిరామచంద్రపురం పంచాయతీ జీడిపుట్టుగ గ్రామంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పచ్చిరొట్ట ఎరువు, నవధాన్యాలు సాగుతో భూమికి కలుగు ప్రయోజనాలు వివరించారు. సిబ్బంది సంజీవరావు,కుమారి, టి.కృష్ణవేణి, శ్రావణి, సుజాత, జయలక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షునికి సన్మానం


తేజేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడుగా నియమితులైన సిరిపురం తేజేశ్వరరావును పలాస నియోజకవర్గ నాయకులు ఆదివారం శ్రీకాకుళంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు లక్కోజు ధర్మారావు, మరడ మనోజ్, జిల్లా వోబీసీ ఉపాధ్యక్షులు డి.పి.యాదవ్, ఉపాధ్యక్షులు ఇప్పిలి వెంకట్రావు ఉన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళి


కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పలాస నియోజకవర్గ బీజేపీ నాయకులు రామానంద స్వామి ఆధ్వర్యంలో బంకేశ్వరి ఆలయం ఆవరణలో కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. మైనారిటీ నాయకులు ఫయాజ్ అహ్మద్, కె.రాజు, దిప్తి పాత్రో, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి


మొక్కలు నాటుతున్న సత్యసాయి భక్తులు

కాశీబుగ్గ: నాటిన మొక్కలను సంరక్షించాలని సత్యసాయి భక్తులు కోరారు. పలాస మండలం రామక్రిష్ణాపురం గ్రామ పరిసరాలలో ఆదివారం మొక్కలు నాటారు. సత్యసాయి ప్రేమ తరూ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. భక్తులు మల్లా రామేశ్వరరావు, పాట్నూరు శ్రీనివాసరావు, ప్రీతీ చౌదిరి తదితరులు పాల్గొన్నారు.

యువతరం సేవా సమితికి గుర్తింపు


మురళీని సన్మానిస్తున్న ఓఎస్‌జీ ఫౌండేషన్ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: పూండి కేంద్రంగా సేవలందిస్తున్న యువతరం సేవా సమితికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు ఆదివారం విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఓఎస్‌జీ ఫౌండేషన్ వార్షికోత్సవంలో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చింత మురళీని దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఓఎస్‌జీ సంస్థ, యువతరం సేవా సమితి ప్రతినిధులు జి.సునీల్, పుష్పలత, దుర్గారావు ఉన్నారు.

ఉత్తమ కవితగా 'మేల్కొలిపే పాత నుయ్యి'


నాగేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: బైపల్లి గ్రామానికి చెందిన రంగస్థల కళాకారుడు, రచయిత మద్దు నాగేశ్వరరావు రచించిన సమాజాన్ని 'మేల్కొలిపే పాత నుయ్యి' ఉత్తమ కవితగా ఎంపికైంది. దీంతో విశాఖపట్నంలో శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 150వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో నాగేశ్వరరావును నిర్వాహకులు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికతో అభినందించారు.

వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ ప్రతినిధులు

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గం వెలమ సామాజిక వర్గం సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జక్కర గ్రామంలోని కొబ్బరితోటలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నివసిస్తున్న వెలమ సామాజిక వర్గం సమావేశం ఆదివారం జరిగింది. అధ్యక్షునిగా ఇప్పిలి క్రిష్టారావు, ఉపాధ్యక్షులుగా రావాడ సుదర్శనరావు, బొద్దుల వల్లభరావు, ట్రెజరర్‌గా గొరిబిడ్డి మన్మథరావు, సెక్రటరీ కప్పల యుగంధర్, సభ్యులుగా రావాడ సతీష్, గొరిబిడ్డి వెంకటరావు, ఇప్పిలి జానకిరామ్, మెండ మురళి, ఇప్పిలి హరిక్రిష్ణ, రావాడ చిన్నజగన్నాథం ఎన్నికయ్యారు. పర్యవేక్షకులుగా జిల్లా కమిటీ నుంచి విచ్చేసిన అల్లు నగేష్, గంగు నరేంద్ర వ్యవహరించారు. సమావేశంలో జిల్లా వెలమ వర్కింగ్ కమిటీ ప్రతినిధులు దుంగ సుధాకర్‌రావు, ముద్దాడ అప్పలనాయుడు, పొన్నాన జయరాం, చీడి రాంబాబు, బింగి చిట్టిబాబు, ధర్మాన ప్రకాష్, గంగు నరేంద్ర పాల్గొన్నారు.

60 మందికి నేత్ర పరీక్షలు


నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గ్రామంలో ఆదివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో శ్రీ రామా సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ వైద్యులు 60 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 32 మందికి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద్, కార్యదర్శి ఈశ్వరరావు, కాస చలపతి ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఘనంగా వీడ్కోలు


ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు

మందస: భిన్నాలి-మదనాపురం గ్రామంలో పని చేసి బదిలీపై వెళ్లిన పలువురు ఉద్యోగులను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. సత్కారం పొందిన వారిలో ఉపాధ్యాయులు ఉమాపతి, ప్రేమ్ కుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులైన పంచాయతీ కార్యదర్శి గంగా స్వప్న, జీవన్ రావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, విద్యా సంక్షేమ సెక్రటరీ ప్రవీణ్ కుమార్, ఇంజినీర్ అసిస్టెంట్ స్వాతి ఉన్నారు. వీరి సేవలను గ్రామ పెద్దలు కొనియాడారు.

నాయకుల పరామర్శ

కంచిలి: బూరగాం గ్రామంలో కంచిలి ఏఎంసీ మాజీ అధ్యక్షురాలు మాస్టీల మంజు మామయ్య నీలయ్య, కొక్కిలిపుట్టుగ పంచాయతీ నాతపుట్టుగ గ్రామంలో మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అనాధి దొళాయి ఇటీవల చనిపోయారు. ఈ రెండు కుటుంబాలను జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ స్థానిక నేతలతో కలిసి ఆదివారం పరామర్శించి సంతాపం తెలియజేశారు. కవిటి మండలం మాణిక్యపురం సర్పంచ్ దేవరాజ్ సాహు ఉన్నారు.

టెక్కలి: టెక్కలి మండలం బొప్పాయిపురం పంచాయతీ చల్లపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త సుగ్గు రామారావు చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, సర్పంచ్ జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేశ్వరరావు, కె.సూర్యం, ఈశ్వర్‌రెడ్డి, కె.ఆనంద్, శ్రీనివాస్, అట్ల రాహుల్ పరామర్శించారు.


కంచిలి: బూరగాంలో నీలయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

గ్రామ ముఖద్వారం ప్రారంభం


ముఖద్వారం ప్రారంభంలో ఎమ్మెల్యే శిరీష తదితులు

వజ్రపుకొత్తూరు: పూండి–నౌపడ రహదారిని ఆనుకుని అమలపాడు వద్ద ఆ గ్రామస్తులు రూ. 20 లక్షలతో సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేసిన ముఖద్వారాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పచ్చని ఉద్దానం ప్రాంతంలో ఆధ్యాత్మికత వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ఉద్దానం అంటే గుర్తుకు వచ్చేలా ముఖద్వారం నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. జై కిసాన్.. జైజవాన్‌తో పాటు గ్రామంలోని ప్రతీ ఆలయాన్ని ద్వారంపై ప్రతిబింబించేలా చక్కటి శిల్ప సౌందర్యం ఎంతో బాగుందన్నారు. మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు, మాజీ ఎంపీపీ గొరకల వసంతరావు, పి.విఠల్, నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం


లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి నూతన కార్యవర్గం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): లయన్స్ క్లబ్ శ్రీకాకుళం హర్షవల్లి అనతికాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. లయన్ వావిలపల్లి జగన్నాథనాయుడు అధ్యక్షతన హర్షవల్లి లైన్స్ క్లబ్ 2025 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం శ్రీకాకుళంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం క్లబ్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మేడిశెట్టి సత్యస్వరూప్, కార్యదర్శిగా లక్ష్మణ్, ట్రెజరర్ పార్వతీశ్వరరావు, ఉపాధ్యక్షులుగా తర్లాడ అప్పలనాయుడు, పాలిశెట్టి మధుబాబు, క్లబ్ సర్వీస్ చైర్‌పర్సన్‌గా గుడ్ల గౌతమ్, మార్కెటింగ్ – కమ్యూనికేషన్స్ చైర్‌పర్సన్ మజ్జి సుమన్, క్లబ్ డైరెక్టర్ మణిశర్మ, క్లబ్ ఎల్‌సీఐఎఫ్ కో–ఆర్డినేటర్ ఎ.వెంకునాయుడు, మెంబర్‌షిప్ చైర్మన్ చందక నీహార్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్, ఎక్స్‌టెన్షన్ చైర్‌పర్సన్‌గా హారిక ప్రసాద్, క్లబ్ పాఠ్‌క్స ఎడాప్షన్ చైర్‌పర్సన్‌గా కరణం శోభారాణి తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్డీఓ ప్రత్యూష, రీజినల్ చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, డాక్టర్ కనుగుల సుధీర్, ఐఎంఏ అధ్యక్షుడు నరసింహమూర్తి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కళ్యాణబాబు, ఏపీఈపీడీసీఎల్ జీఎం సలాది సుబ్బారావు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, విశ్రాంత డీఈఓ బలివాడ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



సోంపేట మండలం చేపలగొల్లగండి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ఎం.దండాసి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఆదివారం దుశ్శాలువలతో సత్కరించారు. సత్కారం అందుకున్నవారిలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, రవి, ధనలక్ష్మి,శాంతి ఉన్నారు. పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు వక్తలు కొనియాడారు. – సోంపేట

మొక్కలు నాటివేత



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని మందస గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డు వెంబడి డివైడర్లపై మొక్కలు నాటే ప్రక్రియను ఆదివారం చేపట్టారు. కమిటీ సభ్యులు మోహన్ ఆచారి, గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్, వడ్డి చంద్రశేఖర్, ఇప్పిలి చిట్టి, తెలుకుల గణేష్, రట్టి లక్ష్మణరావు, ప్రభాకర్ పట్నాయక్, సోమానాత్, శ్రీనివాస పాడి, కోదండ, గోపాల్ పాల్గొన్నారు. – మందస

అలరించిన నృత్య ప్రదర్శన



విశాఖపట్నంలో ఆదివారం జరిగిన శ్రీశ్రీ కళావేదిక 150వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పలాసకు చెందిన తెప్పల చిద్విలాషిని శాస్త్రీయ నృత్య ప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ మహిళా అధ్యక్షులు చిట్టి లలిత, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి, జిల్లా అధ్యక్షులు రామజగన్నాథ్ చేతుల మీదుగా చిద్విలాషిని దుశ్శాలువలతో సత్కరించి ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేసి అభినందించారు. – కాశీబుగ్గ

దగాకోరు చంద్రబాబు


సోంపేట: ఎం.జి.పురంలో క్యూఆర్ కోడ్ కరపత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు

ఎన్నికల సమయంలో లేనిపోని హామీలిచ్చి..అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు దాగా చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. నిరుద్యోగభృతి, 50 ఏళ్లకే పింఛన్, రైతు భరోసా తదితర హామీలు అమలు చేయని విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాదీవెన, వసతి దీవెన నిధులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేశారు. ఆర్‌బీకేలు, సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు సకాలంలో సేవలు అందేవని తెలియజేశారు. చంద్రబాబు మోసాలతో కూడిన క్యూఆర్ కోడ్ కరపత్రాలను పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్


మందస: బాలిగాంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎంపీపీ దొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, మండల పార్టీ అధ్యక్షులు దల్లీ జానకీరావు తదితరులు


పలాస: కొత్తూరు గ్రామంలో రైతుతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు పైల చిట్టి, ఉంగ సాయిక్రిష్ణ, దువ్వాడ రవి తదితరులు


కంచిలి: కేసరపడలో క్యూఆర్ కోడ్ పత్రాలను పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు


నందిగాం: దేవుపురంలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి తదితరులు


ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురం గ్రామంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని వినిపిస్తున్న సమన్వయకర్త పిరియా విజయ


టెక్కలి: శ్యామసుందరాపురంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం


కోటబొమ్మాళి మండలం పాడుగుపాడులో పార్టీ మండల అధ్యక్షుడు హేమసుందర్‌రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు


సంతబొమ్మాళిలో సమావేశమైన వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి తదితరులు


కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 1, 25 వార్డులలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పట్టణ పార్టీ నాయకులు